


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 1 సెప్టెంబర్ 2025 పేజీలు 11


# అయ్యో...! ఎందుకీ అత్యుత్సాహం

- చర్యలు చేపట్టేముందు పునరాలోచించరా?
- అధికారుల చర్యలతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా
- మధురానగర్‌లో హైడ్రా చర్యపై పెదవి విరుస్తున్న కాలనీ వాసులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా...అన్న చందంగా తయారైంది ఈ వ్యవహారం అంటూ పలువురు కాలనీ వాసులు నిట్టూర్పు విడుస్తున్నారు. 'హైడ్రా' అధికారుల తొందరపాటు చర్యలతో లక్షలాది రూపాయల ప్రజా ధనం నేల పాలైందని వారు వాపోతున్నారు. వివరాలలోకి వెళితే...జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీ ప్రధాన దారిలో అక్రమ పార్కింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు మధురానగర్ సంక్షేమ సమితి వారు నాలా స్లాబుపైన మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో, అదేవిధంగా ట్రాఫిక్ పోలీసుల సహకారంతో అల్యూమినియం డివైడర్‌ను కొంతకాలం క్రితం ఏర్పాటు చేశారు. బోల్టు ఫిట్టింగ్‌లతో దాదాపు 500 మీటర్ల వరకు గ్యాలనైజ్‌డ్ ఛానల్‌ను సుమారు 42 లక్షల రూపాయల వ్యయంతో రెండు ఫేజ్‌ల వారీగా డివైడర్‌ను నిర్మించి అందులో గ్రీనరీ కోసం మొక్కలు కూడా పెంచుతున్నారు. కాగా ఆదివారం ఉదయం హైడ్రా సిబ్బంది వచ్చి ఈ డివైడర్‌ను తొలగించారని సంక్షేమ

మిగతా 2లో

## రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలపై

# బిజెపి నాయకుల నిరసన



మియాపూర్,మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు చేసి నిరసన చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే

మిగతా 2లో

# రిజర్వేషన్లే లక్ష్యంగా దద్దరిల్లిన బీసీల యుద్ధభేరి సభ

- 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు పోవాలి
- బీసీల జనాభా దేశంలో ప్రశ్నార్ధకంగా ఉంది
- కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖ ఉండాలి
- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ
- 56% ఉన్న బీసీలు ,ఆయుధాన్ని సక్రమంగా వాడుకోవాలి
- దేశంలో బీసీలు రెండో శ్రేణి పౌరులుగా ఉన్నారు
- దేశంలో 90 శాతం అధికారం బీసీలకే ఉండాలి
- శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి
- ఐక్యతతో బలం పెంచుకోవాలి
- 42 శాతం రిజర్వేషన్లకు సిపిఐ మద్దతు ఉంటుంది
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- 42 శాతం రిజర్వేషన్లకు అన్ని పార్టీల మద్దతు ఉంది
- 50 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో సాధించేవరకు వదలం
- రిజర్వేషన్ల కోసం తెగించి పోరాడుదాం
- ఫీజు రియంబర్స్మెంట్‌కు సిపిఐ, సిపిఎం మద్దతు ఉండాలి
- బిల్లుపై కోర్టుకు వెళితే, వారి ఇండ్లను ముట్టడిస్తాం
- పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల తోనే ఎన్నికలకు పోవాలని, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటాన్ని వదలొద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. అసెంబ్లీలో చట్టం చేసిన బిల్లుపై ఎవరైనా కోర్టుకు వెళితే, వారి ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీల యుద్ధభేరి సభను నిర్వహించారు. 48 బీసీ కుల సంఘాలు 36 బీసీ సంఘాలు 28 ఉద్యోగ సంఘాలతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ లు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... బీసీలు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 243 ఆర్టికల్ ప్రకారం రిజర్వేషన్లను పెంచే అర్హత రాష్ట్రాలకు ఉందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు తోనే స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్రంలో ఎత్తేసే కుట్ర జరుగుతుందని, దీనిపై జరిగే మా పోరాటానికి సిపిఐ, సిపిఎం పార్టీల మద్దతు ఉండాలని ఆయన కోరారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు నూతన గురుకులాలు, హాస్టల్స్, పాఠశాలల ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం, దళిత రిజర్వేషన్లు నెరవేరాయని, మిగిలిన బీసీల రిజర్వేషన్లను సాధించేవరకు ఉద్యమాలను ఆపొద్దని ఆర్ కృష్ణయ్య అన్నారు. అనంతరం మాజీ గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ.. దేశంలో బీసీల జనాభా ప్రశ్నార్ధకంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. అంబేద్కర్, పూలే పోరాటాలు మనకు స్ఫూర్తి అన్నారు. బీసీలకు ప్రత్యేక బడ్జెట్ ఉండాలని కోరారు బీసీలకు చట్టబద్ధ రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు. బీసీలకు జరుగుతున్న సంక్షేమం వెనక ఆర్ కృష్ణయ్య పోరాటాలు ఉన్నాయని ప్రశంసించారు. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ..

మిగతా 2లో

# అయ్యో...! ఎందుకీ అత్యుత్సాహం

**మొదటి పేజీ తరువాయి :**

సమితి వారు, కాలనీ వాసులు పేర్కొంటున్నారు. తాము కమిషనర్ ఆదేశాల మేరకే తొలగిస్తున్నామని సిబ్బంది పేర్కొన్నారని, అయితే తాము డివైడర్ వెడల్పు తగ్గిస్తామని, నాలాపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నదని దాని డిజైన్ కూడా చూపించామని తెలిపారు. దీనిని సంక్షేమ సమితి సర్వ సభ్య సమావేశం తీర్మానం ప్రకారం నిర్మించడం జరిగిందని కూడా తెలిపామని వివరించారు. నాలా రోడ్డు డివైడర్‌ను తొలగించొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ , జూబ్లీహిల్స్ ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులను సంక్షేమ సమితి వారు కలిసి కోరడం కూడా జరిగింది. సంక్షేమ సమితి సభ్యులు కూడా శనివారం హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చి తమకు కొంత సమయం కావాలని, వచ్చే నెలలో సర్వ సభ్య సమావేశంలో కమిషనర్ గారి సూచనను సమావేశంలో పెట్టి తగిన చర్యలు చేపడతామని విన్నవించినట్లు సంక్షేమ సమితి వారు తెలిపారు. కానీ, ఊహించని విధంగా ఆదివారం ఉదయం 8 గంటలకు హైడ్రా సిబ్బంది వచ్చి డివైడర్‌ను తొలగించే పనిలో నిమగ్నమైనట్లు తెలిపారు. ఈ చర్యతో ఖంగు తిన్న సంక్షేమ సమితి వారు దీనిని ఆపేందుకు చేసిన ప్రయత్నాలన్నిటినీ వారు తోసిపుచ్చి, స్థానికంగా ఉండే కొందరి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని లక్షలాది రూపాయలతో ప్రజా ప్రయోజనాలకోసం నిర్మించిన డివైడర్‌ను అధికారులు, సిబ్బంది తొలగించడం ఎంతో శోచనీయమని సంక్షేమ సమితి వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రా కమిషనర్ గారు తీసుకున్న నిర్ణయం సరైనదేనా అనేది కాలనీ వాసులు, అధికారులు, విజ్ఞులు, ఇతర పెద్దల విజ్ఞతకే వదిలేస్తున్నామని సంక్షేమ సమితి వారు పేర్కొన్నారు. మరి సంక్షేమ సమితి వారు డివైడర్ నిర్మాణం కోసం ఖర్చు చేసిన 42 లక్షల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగా అయిందని, అధికారులు తీసుకున్న తొందరపాటు నిర్ణయానికి విలువైన ప్రజా ధనం వృధా అయిందని, దీనికి బాధ్యులెవరు?...అని వారు వాపోయారు. నాలా పరిరక్షణతోపాటు, అక్రమ పార్కింగ్‌ను అడ్డుకోవడమేగాక, పచ్చదనం-పరిశుభ్రతతో భాసిల్లుతున్న రోడ్డు డివైడర్‌ను తొలగించడం భావ్యమేనా అని సంక్షేమ సమితి వారు, కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.

## అరె కటిక కులస్తుల ఆరు డిమాండ్లను శాసన మండలిలో గొంతుకను వినిపించాలంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అరె కటిక అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,ఆరె కటిక హక్కుల సాధనకోసం కవి,గాయకులు,కంటెస్టెడ్ ఏమ్మెల్యే భూంపల్లి ఆశోక్‌కుమార్‌జీ,జాయింట్ సెక్రెటరి జమాల్‌పూర్ శ్రీనివాస్‌లు ప్రత్యేకంగా శనివారం పిర్జాదీగూడలోని క్యూ న్యూస్ కార్యాలయానికివెళ్ళి క్యూ న్యూస్ వ్యవస్థాపకులు,,ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ప్రత్యేకంగా కల్సి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర శాసన మండలిలో ఆరె కటిక కులస్థుల ఆరు డిమాండ్లతోపాటు ఏక్సైజ్ పాలసీలో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ వారు వినతిపత్రంలో విన్నవించారు. తర తరాలుగా గ్రామాల్లో తమ కులస్థులు కేవలం మాంసం అమ్మే కుల వృత్తితోపాటు ఇప్ప సారానుకూడ తయారుచేసి,అమ్మేవారని,గతంలో అబ్కారీ అధికారులు తమ కులస్థులమీద దాడులు నిర్వహించి, గ్రామాల్లో ఇప్ప సారాను తయారు చేయకుండా అడ్డుకోవడమేగాక,తమ కులస్థులమీద ఎన్నో కేసులుపెట్టి చిత్రహింసలకు గురిచేశారని వారు గుర్తు చేశారు. తమ కులస్థుల తరపున ఏ ఒక్క మంత్రిగాని,ఎం.పి.గాని,ఏమ్మెల్యేగాని,ఏమ్మెల్సీగాని లేకపోవడంతోనే రాష్ట్రంలో తమ కులస్థులు అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడిపోయారని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ కులస్థుల న్యాయమైన ఆరు డిమాండ్లతోపాటు ఏక్సైయిజ్ పాలసీలో 30శాతం రిజర్వేషన్‌ను కల్పించవల్సిన అవసరం ఎంతో ఉందని,తమ కులస్థులు పడుతున్న సాధక బాధలను శాసన మండలిలో తమ సమస్యలపై గొంతుకను వినిపించి, తమ కులస్థులకు తగిన న్యాయం చేసేందుకు కృషి చేయాలంటూ వారు ప్రత్యేకంగా ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను అభ్యర్థించారు. అందుకు ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే స్పందించి,తప్పకుండా ఆరె కటిక కులస్థుల కుబు వృత్తిమీద ఆధారపడి బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్న వారి సాధక,బాధలను తప్పకుండా శాసన మండలి సమావేశంలో తన గొంతుకను వినిపించమేగాక, రాష్ట్ర ముఖ్యమంత్రికి,అబ్కారీ మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చిన తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. అనంతరం క్యూ న్యూస్ సుదర్శన్ గారిని లైవ్‌లో అరె కటిక సమస్యలు,ఏక్సైజ్ పాలసీలో 30శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కల్సిన వారిలో అల్వాల్ సోషల్ మీడియా కన్వీనర్ కామ్లేకార్ వేంకటేశ్వర్‌జీకూడ పాల్గొన్నారు.

## లార్డ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఓరియంటేషన్ కార్యక్రమం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: లార్డ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లా ప్రొఫెసర్ మరియు తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ (డాక్టర్) వి. బాలకిష్ట రెడ్డి హాజరై, భవిష్యత్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజాన్ని రూపొందించడంలో సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన చైర్మన్ బాషా మొహియుద్దీన్, కార్యదర్శి రిజ్వానా బేగం, వైస్ చైర్మన్ సయ్యద్ తౌసీఫ్ అహ్మద్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ తన్వీర్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కె. సింగ్, డీన్ మొదటి సంవత్సరం డాక్టర్ జె. శశి కిరణ్, కళాశాలలోని వివిధ శాఖల డీన్లు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను దర్శించిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138 డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొల్పిన గణేష్ మండపాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాలు వద్ద అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీపీ కాలనీ ప్రెసిడెంట్ గోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘుయాదవ్, హనుమాన్ నగర్ లో బజరంగ్ యూత్ అసోసియేషన్, సప్తగిరి కాలనీ అసోసియేషన్, జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్య క్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో గణేష్ మండపాలను దర్శించుకుని, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్ర మాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసి ంహ, మల్లేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, జగదీష్, పాండు రంగాచా రి, నర్సింగ్, లక్ష్మణ్, శివ, ఆనంద్, కిట్టు, సునీ ల్ ,ప్రణయ్ ,హ రీష్, నాని, అరవింద్, నవీన్, అభిలాష్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

### రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలపై

## బిజెపి నాయకుల నిరసన

**మొదటి పేజీ తరువాయి :**రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్%-%ఆర్జేడీ పార్టీల మద్దతు చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు ప్రతి భారతీయుడి హృదయాన్ని కలిచివేసాయని, తల్లి పట్ల ఇంత హీనమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల అసలైన వారి విష సంస్కృతికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి ,నాగుల గౌడ్, జిల్లా నాయకులకు కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాణిక్ రావు ,డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ,జితేందర్, మహేష్ యాదవ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, సీతారామరాజు ,గణేష్, పట్టాభిరామ్, జితేందర్ లను అరెస్ట్ చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. శాంతి భూషణ్ రెడ్డి, ప్రసాద్, రాజు శెట్టి , రామ్ రెడ్డి ,శ్రీనివాస్, శివరాం, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,రాము,%ంఎ% చాంద్ ,సురేష్, మాన్యం, అభిషేక్, ప్రభాకర్, శివ భాష,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లే లక్ష్యంగా దద్దరిల్లిన బీసీల యుద్ధభేరి సభ

**మొదటి పేజీ తరువాయి :**దేశంలో 56% జనాభా ఉన్న బీసీలు, ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశంలో 90 శాతం అధికారం బీసీలదే కావాలని కోరారు. దేశంలో బీసీలు రెండో పౌరులుగా ఉండటం దురదృష్టకరమని ఆవేదన చెందారు. మన ఓటు మన ప్రయోజనాలకే ఉపయోగపడాలని అన్నారు. సిపిఐ నేత నారాయణ మాట్లాడుతూ.. ఐక్యతతోనే బీసీల బలం పెరుగుతుందని అన్నారు. వ్యవస్థను రాజకీయం శాసిస్తుందని తెలిపారు. రాబోయే 2029 ఎన్నికలు కనీసం 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్లు, 9వ షెడ్యూల్ ప్రకారం జరగాలని కోరారు. అసెంబ్లీలో బీసీ బిల్లు పై చర్చ జరుగుతుంటే మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బీసీల 42% రిజర్వేషన్లకు తమ సిపిఐ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సభలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పురుషోత్తం, విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ, సుధాకర్, దానకర్ణ చారి, శ్రావణి, భరత్ గౌడ్, విజయ రాఘవేంద్ర ,కృష్ణమాచారి, శ్రీనివాస్, ప్రభు గౌడ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె.డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడుగా అమరేందర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయనగర్ కాలనీ (ఎస్.కె.డి నగర్ ) సంక్షేమ సంక్షేమ సంఘం నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నికయింది. కాలనీ అధ్యక్షులుగా అమరేందర్‌రెడ్డిని కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ నూతన కమిటి కన్వీనర్‌గా పుల్లారెడ్డి, కో కన్వీనర్‌గా రఘురామ్‌నేత, గౌరవ అధ్యక్షులుగా నంద్యాల సుధాకర్‌రెడ్డి, అధ్యక్షులుగా అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌రావు, కోశాధికారిగా ఎన్.వి. కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా పాపారావు, రమణ, నారాయణ, జాయింట్ సెక్రటరీలుగా తులసిరెడ్డి, రూప్ల, నాగార్జున చారి, ముఖేష్‌లతో పాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాలనీ అధ్యక్షుడుగా పని చేయడంతో పాటు నిరంతరం కాలనీ సంక్షేమ సంఘంలో ప్రతినిధిగా ఉంటు కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం కాలనీ పెద్దల అండదండలతో అన్ని విధాలుగా కృషి చేసిన తన పై నమ్మకంతో కాలనీ నూతన అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు కాలనీ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. కాలనీ పెద్దల సహాయ సహకారాలతో కమిటి కార్యవర్గ సభ్యులమంతా సమిష్టిగా ఉంటు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# 50 ఏళ్ల వయసులోనూ బ్యాట్ బాల్‌తో మెరిసిన మహిళలు

## ● సుప్రీమ్ స్ట్రైకర్స్ విజేతలు ● ఇన్నర్ వీల్ ఛాంపియన్స్ క్రికెట్ లీగ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఇన్నర్ వీల్ ఛాంపియన్స్ క్రికెట్ లీగ్ ఆదివారం హైదరాబాద్‌లోని శౌర్యా కన్వెన్షన్, యూసుఫ్‌గూడలో ఘనంగా నిర్వహించబడింది. భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మొహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ లీగ్‌లో నాలుగు జోనల్ జట్లు %–% వెస్ట్ జోన్ నుంచి సుప్రీమ్ స్ట్రైకర్స్, ఈస్ట్ జోన్ నుంచి రీగల్ రేంజర్స్, సౌత్ జోన్ నుంచి రాయల్ లెజెండ్స్, నార్త్ జోన్ నుంచి రైజింగ్ స్టార్స్ %–% పోటీపడ్డాయి. ఫైనల్‌లో వెస్ట్ మరియు ఈస్ట్ జట్లు తలపడగా, సుప్రీమ్ స్ట్రైకర్స్ విజేతలుగా నిలిచారు. ఈ క్రికెట్ లీగ్‌ను ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ 315 ఒక రోజు కార్నివల్‌లో భాగంగా నిర్వహించింది. ప్రతి జట్టులో 11 మంది ఆటగాళ్లు ఉండగా, వారందరూ సుమారు 50 ఏళ్ల వయసు గల మహిళలే. ప్రతి మ్యాచ్ 10 ఓవర్ల ఫార్మాట్‌లో జరిగింది. అజారుద్దీన్ మాట్లాడుతూ 60 ఏళ్లు దాటిన మహిళలు కూడా ఇంత ఉత్సాహంగా లీగ్ మ్యాచ్‌లు ఆడటం నిజంగా ప్రేరణనిచ్చే విషయం. మరిన్ని మహిళలు క్రికెట్‌లోనైనా, లేక ఇతర యాక్టివ్ లైఫ్‌స్టైల్ ఈవెంట్స్‌లోనైనా భాగం కావాలి" అని ప్రశంసించారు.

# భక్తి శ్రద్ధలతో మహా గణపతి హోమం





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా రాజీవ్‌నగర్ కాలనీ గణేశ్ మండపం వద్ద ఆదివారం భక్తి శ్రద్ధలతో మహా గణపతి హోమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ హోమం కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్ తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం కిలారి మనోహర్ పూర్ణాహుతిని హోమ గుండంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాలనీ వాసులేగాక పరిసర ప్రాంతాల భక్తులు సైతం పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఛత్రీనాక పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన డి.సి.పి. స్నేహా మెహ్రా

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా శనివారం రాత్రి ఛత్రీనాక పోలీస్ స్టేషన్ పరిధిలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి,వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. స్నేహ మెహ్రా మాట్లాడుతూ ఈసారి వినాయక మండపాలన్ని ఉదయంనుంచే నిమజ్జనానికి తీసుకెళ్ళి,సాయంత్రంవరకు నిమజ్జనం అయ్యేవిధంగా ఉత్సవ సమితి, వినాయక మండపాల నిర్వాహకులు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలరు. గతంలో జరిగిన పరిస్థితుల దృష్ట్యా, ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం ముగియాలంటే,త్వరగా వినాయక మండపాలను నిమజ్జనానికి తరలించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సౌత్ జోన్‌కు సంబంధించిన ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,ఉత్సవ సమితి ప్రతినిధులు,మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



### గోషామహల్ నియోజకవర్గంలో ప్రతిష్టించిన వినాయక మండపాలను

## సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః వినాయక నవతి ఉత్సవాలను పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ శనివారం రాత్రి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రతిష్టించిన వినాయక మండపాలను సందర్శించి,వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్ జి. శంకర్‌యాదవ్‌కూడ పాల్గొని వినాయక మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌ను,శంకర్ యాదవ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ధర్మపురి కాలనీ రోడ్ నెంబర్ 6 లో కొలువైన గణనాథునికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఏకదంతుడు లంబోదరుడు విఙ్ఞ నాయకుడు అయినా విఘ్నేశ్వరుడికి మహెూదరా బ్రదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఐదవ రోజు పూజలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హర్షిత్, గణేష్, కార్తీక్,నిశి, వెంకట్, శివ సాయి, సంజయ్, ఆనంద్, నాగార్జున, ప్రణీత్, సాయికుమార్, నవీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.....

**. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్....**

# విద్యార్థుల ప్రతిభ!!



ముషీరాబాద్, మేజర్ న్యూస్ : విద్యార్థులు విద్యతో పాటు మార్శ ల్ ఆరట్స్ లో ఆసక్తి , ,ఈ మేర కు పద్మారావు నగర్ ,లో తైక్వాండో సాయిరక్ష అకాడమీ, ఎన్ ,స్వామి ,ఆధ్వర్యంలో ,బెల్ట్ గ్రేడింగ్ కలర్ బెల్ట్ టెస్టులో ఉత్తీర్ణులైన క్రీడాకారులకు సర్టిఫికెట్ల మెడల్స్ ,ప్రధానోత్సవ కార్యక్ర మంనిర్వహించారు. ఈ సందర్భంగా ము ఖ్య అతిథిగా గ్రాండ్ మాస్టర్లు ,వెంకటేశం , పర్వత్ కుమార్ , ఎగ్జామినేర్ సంజయ్ , హైదరాబాద్ అధ్యక్షులు ,కృష్ణ ,50 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్లు, బెల్టులు, మెడల్స్ పంపి ణీ చేసి , అధ్యక్షులు ,స్వామి ,మాట్లాడారు. తైక్వాండో క్రీడ లు ఆ త్మస్థైర్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. వి ద్యా ర్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉం టుందని, విద్యా, ఉద్యోగ, రంగాలలో రిజర్వే షన్లు సైతం ఉటాయని పేర్కొన్నారు. ,సీనియర్ కోచ్లు లక్ష్మినారాయణ, రాకేష్ కుమార్, జయేంద్ర ,, వైష్ణవి , సాకేత్, అమృత , పరిణిక , రాయల్ సుకన్య , డాన్ సునీత ,పాల్గొన్నారు.

## మట్టి గణపతిని దర్శించుకున్న మాగంటి వజ్రనాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసుఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ బి బ్లాక్ లో గత 15 ఏళ్లగా శ్రీ వాసవి యువజన సేవా సంఘం ఆధ్వర్యం లొ నిర్వహిస్తున్న శ్రీ బాల వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు మాగంటి వజ్రనాథ్ మట్టి గణపతి ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మట్టి గణపతిని పెట్టడమే కాకుండా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు అభినందనీయమన్నారు. కార్యక్రమం లో సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ, సూర్యారావు, బుజ్జి, శ్రీనివాస్ రావు, ప్రసాద్ బాబు, మహేష్, యతిరాజ్, అనిల్, పి.నవీన్, సాయి, ఏ.నవీన్, రాజా, జగన్, రాంజీ, రాజేష్, మణికంఠ, కిరణ్, బి,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వ సంస్థ నుండి ఉచిత శిక్షణ

జూబ్లిహిల్స్, మేజర్ న్యూస్: భారత సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా ప్రభుత్వ సంస్థ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని శ్రీశీత్ ఎంటర్‌ప్రైజెస్ రామ్‌నగర్‌లో జ్యూట్ బ్యాగ్ తయారీ మరియు టైలరింగ్‌పై ఉచిత వ్యవస్థాపకత మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 1వ వారం నుండి 45 రోజుల పాటు ఉంటుంది, ఈ కార్యక్రమం యొక్క ప్రయోజనాలు ఏమిటంటే. ప్రాక్టికల్, మార్కెటింగ్‌పై మార్గదర్శకత్వం మరియు వ్యాపారం ప్రారంభించడంపై శిక్షణ ఇవ్వబడుతుంది, రిజిస్ట్రేషన్ కోసం 9494959108 కు కాల్ చేయండి. అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత మరియు 45 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు.

## మల్లికెడిని వరించిన లడ్డూ!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సినారే కళాపీఠం అధ్యక్షులు మల్లికెడి రాములు రూ. 26 వేలకు వినాయక లడ్డూ ని కైవసం చేసుకున్నారు. లడ్డూ వేలం లో తన కు లడ్డూ రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కొంటోన్మెంట్ డిపో టీ ఎస్ ఆర్టీసీ డ్రైవర్ గా రాములు ఉద్యోగం చేస్తున్నారు. తుర్కయాంజల్/ అబ్దుల్లా పూర్ మెట్ మధురానగర్ కాలనీ వినాయక వేడుకల్లో లడ్డూ వేలం పాట జరిగింది. మల్లికేడి రాములు సుమిత్ర దంపతులను సత్కరించారు. రాములు తన యుడు సాయి కృష్ణ పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్ కాలనీ అధ్యక్షులు గుర్రం జగన్ మోహన్ రెడ్డి కాలనీ వాసులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# మూషికా వాహనుడికి మనసే మందిరం

## విఘ్నాలను తొలిగించే వినాయకుడికి కాలనీలలో అపూర్వ నీరాజనం

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఉత్సవ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆదివారం డివిజన్ పరిధిలోని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ -1, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, శాతవాహననగర్ కాలనీ, స్నేహమయినగర్ కాలనీ, ఎన్జీఓస్‌కాలనీ రాజీవ్‌గాంధీపార్క్, బాల్‌రాజ్‌నగర్, టీచర్స్ కాలనీ ఫేస్ -3, సత్యసాగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, గాయత్రినగర్ కాలనీ, విజయపురి కాలనీ ఫేస్ -2, ఎస్‌కెడినగర్ కాలనీ, అనంతవేణినగర్ కాలనీ, మైల్ స్టోన్ విల్లాస్ కాలనీలలో నెలకొల్పిన గణేష్ మంటపాలను సందర్శించి ఘణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు కాలనీలలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ ముల్లోకాలను ఏలే మూషికా వాహనుడికి మనసే మందిరమని, విఘ్నాలను తొలగించే వినాయకుడికి కాలనీలలో అపూర్వ నీరాజనం జరుగుతుందన్నారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కాలనీల వాసులంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్బంగా కార్పోరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడుపు సందీప్‌రెడ్డి, ఉత్సవ నిర్వాహకులతో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా ఆండ్రోమెడా సుబ్బు గణేశ్ నిమజ్జనోత్సవం

అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులోని ఆంధ్రోమెడా సుబ్బు వెర్టికల్ కార్యాలయంలో వినాయక నిమజ్జనోత్సవం శోభాయమానంగా సాగింది .ఐదో రోజైన ఆదివారం కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుని విగ్రహాన్ని నిర్వాహకులు నిమజ్జనం చేశారు.ఉత్సవంలో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో సంస్థ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రదీప్ కుమార్ అనే సిబ్బంది రూ.11వేలకు లడ్డూను దక్కిం చుకున్నారు. లడ్డూ వేలం పాట అనంతరం లడ్డూ హారతి చేశారు.భక్తజనులకు అన్నప్రసాద వితరణ చేశారు.తరువాత కార్యాలయ ప్రాంగణం నుంచి ట్యాంక్ బండ్ వరకు నిమజ్జనోత్సవ శోభాయాత్రను చేశారు.మేళతాళాలు, డప్పు వాయిద్యాల చప్పుళ్ళు, భక్తుల నాట్యాల మధ్య శోభాయాత్ర దారంతటా శోభాయమానంగా సాగింది.గణణాథుడి జయజయధ్వా నాలతో బాటంతా మారుమ్రోగింది.ఈ ఉత్సవంలో ఆంధ్రోమెడా సుబ్బు వెర్టికల్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, జగదీశ్వరి,అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ నాయుడు,రాజేంద్ర చారి,డి. శ్యామ్,ప్రదీప్,పి.శ్యామ్,భానోద్య, రమేశ్,దీప్తి,ఇషిత, కిశోర్,సాయి,శ్రావణి, ప్రదీప్ కుమార్ తదితరులతో పాటు భక్త జనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సంజయ్ గాంధీనగర్ లో సాయి గణేష్ మహారాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం 50 మందితో రక్తదాన శిబిరం, నిరుపేద విద్యార్థులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చేతులమీదిగా అందజేశారు. అనంతరం రక్తదానం చేసి యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వినాయకుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గం ప్రజలు, యువకులు గణపతి మండపం చుట్టుపక్కల జాగ్రత్త ఉంటూ ఆ విగ్నేశ్వరుడికి పూజలు అందించాలన్నారు. విగ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు, కూన రాఘవేందర్ గౌడ్, పెద్ద అరుణ్ కుమార్, అనిల్ కుమార్, హనుమంతరావు, సింగారయ్య, గోపాల్ రెడ్డి, పున్నారెడ్డి, రాములు కుమార, జైపాల్ రెడ్డి, రాజ కుమార్, అనిల్ కుమార్, రాజశేఖర్, ఏ అనిల్, హరి, సత్యనారాయణ, గిరి, డాక్టర్ అజయ్, వీర మణికంఠ, సాయి, వినోద్, సతీష్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, వివేక్, కార్తీక్, లక్ష్మి నర్సింహా రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి నవరాత్రి ఉత్సవాలు

- ఉత్సవాలకు విశేషంగా హాజరవుతున్న కాలనీల వాసులు • ప్రతి రోజు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు • ప్రసాద వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూష్ఃవనస్థలి పురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి వారి ఆధ్వర్యంలో కాలనీ యూత్ అసోసియేషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందుతున్నారు. ఈ సందర్బంగా నిర్వాహకులు ప్రతి రోజు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు అతిధులను ఉత్సవ కమిటి అధ్యక్షులు నేలపాటి రామారావు, కార్యదర్శి లగ్గోని శ్రీధర్‌గౌడ్‌లు, కమిటి సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, కార్యదర్శి డి కరుణాకర్‌రెడ్డి, కాలనీ వాసులు గుర్రం గోపాల్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేశుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలి

## అన్నదాన కార్యక్రమంలో గౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : వాడవాడల గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ఆ గణేషుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమూద్ గౌసుద్దీన్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆదివారం గౌసుద్దీన్ గాయత్రీనగర్, తులసినగర్, పర్వత్‌నగర్, జనప్రియ నగర్, లక్ష్మీనగర్, సఫ్దార్‌నగర్ తదితర ప్రాంతల్లో గణనాథుల మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, జ్ఞానేశ్వర్, నూర్‌ఖాన్, సంజీవరెడ్డి, సుమన్, శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ బంగారు, సాంబయ్య, బాబి, మల్లిఖార్జున్, యోగిరాజు, లక్ష్మి, రేవతి, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజున వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ, అసిస్టెంట్ ఇంజనీర్, వై. అనూష తన పుట్టినరోజు సందర్భంగా హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎం.బి.బి.ఎస్ (వైద్య) విద్యార్థిని రాత్లవాత్ సునీతకి ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం అనూష, క్రాంతి చేతుల మీదుగా రూ.20,000 ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. రాత్లవాత్ సునీతకి కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది. కుటుంబ నేపథ్యం సైదాబాద్ సింగరేణి కాలనీలో నివాసం ఉంటూ తండ్రి ఆటో నడుపుతున్నాడు. తల్లి మతిస్థిమితంతో ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న వైద్య విద్యార్థినీ కుటుంబానికి రూ.20,000 అందించి, ఆసరాగా నిలబడిన అనూష, క్రాంతిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# బొజ్జ గణపయ్యకు భక్తితో వీడ్కోలు



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌ఆర్టీ 818కు చెందిన రావుల లక్ష్మీనారాయణ,సరాఫ్ సంతోష్ కుటుంబాలు వినాయక నిమజ్జనోత్సవాన్ని ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నా, పెద్ద అంతా ఒక్కటై స్వామి వారికి పూజలను నిర్వహించారు.ఆనందోత్సాహాలతో భక్తి గీతాలు ఆలపిస్తూ,నాట్యం చేస్తూ బొజ్జ గణపయ్యను నిమజ్జనానికి తీసుకెళ్ళారు. అడుగడుగునా గణపతి బప్పా మోరియా అంటూ జయజయధ్వానాలు చేస్తూ భక్తితో వీడ్కోలు పలికారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలవ్వాలి

## రిజర్వేషన్లకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలపాలి : ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుందనీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. అనంతరం కొన్ని తీర్మానాలను ప్రవేశ పెట్టి ఆమోదించారు. .రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలు అయ్యేలా అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు.అసెంబ్లీలో మాత్రమే బిల్లు పాస్ అయితే సరిపోదని, పార్లమెంట్లో కూడా బీసీ బిల్లు పాసు కావడానికి బిజెపి నాయకులు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలినీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్ర ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలినీ అన్నారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కూడా సంపూర్ణ మద్దతు తెలియ చేయాలినీ అన్నారు. అసెంబ్లీ సమావేశాలు టైంపాస్ సమావేశాలుగా కాకుండా, ప్రజా సమస్యలపై చర్చ జరగాలినీ, అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, సిరిసిల్ల జిల్లాల ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి నీ డిమాండ్ చేశారు.చనిపోయిన కుటుంబ సభ్యులకు రూ .50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి, అదేవిధంగా ఇల్లు ధ్వంసమైన వారికి పది లక్షల సహాయం అందజేయాలి, పంటలకు నష్టపరిహారం చెల్లించాలి నీ తెలిపారు.రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టి, రైతులకు పదిలక్షల నష్టపరిహారం ఆర్థిక సహాయం చేయాలినీ తెలిపారు. అలాగే రాష్ట్రంలో యూరియా కొరత వల్ల అనేక పంటలు దెబ్బతిన్నాయి వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను అరికట్టేందుకు వెంటనే నోటిఫికేషన్లు జారీ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలి నీ కోరారు.పెన్షన్లు రూ.2000 నుండి 4000 చేయాలి, వికలాంగులకు రూ .4000 నుండి 6000 చేయాలని అన్నారు.ప్రతి మహిళకు ఇస్తామన్న రెండువేల రూపాయలు,అమ్మాయిలకు స్కూటీలను వెంటనే ఇవ్వాలి,నిరుద్యోగులకు ఇస్తామన్న రాజీవ్ యువ వికాసం పథకం కింద బ్యాంకు రుణాలను వెంటనే మంజూరు చేయాలనే తీర్మానాలను ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రవేశ పెట్టి అమలుకై పోరాటం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ తోబాటు మాజీ కన్వీనర్ బుర్ర రాముగౌడ్ మరియు మాజీ కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ అన్సారి, మాజీద్ అలాగే మహిళా నాయకులు, యమునాగౌడ్ హేమా సుదర్శన్ జిల్లోజు, జావీద్, దివ్యాంగ కమిటీ మాజీ అధ్యక్షులు దర్శనం రమేష్ యువజన విభాగం మాజీ అధ్యక్షులు విజయ్ , నిర్మల్ నియోజకవర్గ కన్వీనర్ హైదర్ మంచిర్యాల కన్వీనర్ నయీమ్ పాషా, పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ ముక్తధీర్, షహబాజ్, అఫ్జల్ సలాం, రమ్య గౌడ్, సుధారాణి, కొడంగల్ శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌లో గణేష్ మండపాలను సందర్శించిన : కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లో గల రామయ్య నగర్, హుడా ట్రేడ్ సెంటర్, ఆదర్శ్ నగర్, నెహ్రూ నగర్, గోపినగర్, శ్రీరామ్ నగర్ సీ బ్లాక్, సాగర సంఘం కమిటీ హాల్ లో మరియు నల్లగండ్ల హుడా, నల్లగండ్ల చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆవరణలో పలు కాలనీల్లో, బస్తీలలో విఘ్నేశ్వరుని మండపాలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికి శాలువాతో కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ లో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను పెట్టి రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని కాంక్షించారు. ఆ విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, జనార్దన్ రెడ్డి, లక్ష్మి నారాయణ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, విజయేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహా, సుభాష్, రమేష్, రంజిత్, రవికిరణ్, శంకర్ సింగ్, మహేందర్, షాకీర్, ఖాసీం, సాయి, విజయ్, నాందేవ్, గోపినగర్, నెహ్రూ నగర్ యూత్ తదితర గణేష్ మండపం ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వినాయక్ నగర్ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలి

### కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వినాయక్ నగర్ డివిజన్ మరిం త అభివృద్ధి పథంలో పయనించాలని, ప్రజ లు అందరూ సంతోషంగా ఉండాలని డివిజ న్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆకాంక్షించారు. ఆదివారం ఆమె, బీజేపీ నాయకులతో కలిసి వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో నెలకొల్పిన వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆమె ప్రత్యేక పూజలో పాల్గొని, గణ నాథుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయా మండపాలు వద్ద నిర్వాహకులు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులతో పాటుగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్య వర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్య క్షుడు మంగేష్ కుమార్, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు సాయిసురేష్, గోపాల్, జగదీష్ చారీ, జ్యోతి ర్మయి, సుమలత, లక్ష్మి, మల్లేష్ యాదవ్, రమేష్, వెంకటేష్, సోమనాథ్ చారీ, పంజా శ్రీనివాస్, శ్రుకేశ్, సాయిరామ్, నవీన్ తదిత రులు పాల్గొన్నారు

## గణపతి పూజలో పాల్గొన్న మాజీ మేయర్ కుటుంబ సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, వారి కుమారులు నూతన దంపతులు కోలన్ అభిషేక్ రెడ్డి, కోలన్ రిషికేష్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం గణపతి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ కేజీఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మట్టి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్త అంజన్ కుమార్ యాదవ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. క్రైస్తవులు ఎదుర్కుంటున్న సమస్యలకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం లభించేవిధంగా చర్యలు తీసుకుంటానని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి ఎంపి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. బోరబండ బస్టాప్ సమీపంలో ఉన్న ప్రే పవర్ చర్చను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ మేరకు క్రిస్టియన్ కుటుంబ సభ్యులు, స్థానిక చర్చ్ పాస్టర్లు పలు సమస్యలను అంజన్ కుమార్ దృష్టికి తీసుకవచ్చారు. మీ సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి ఆఆ సమస్యలకు పరిష్కారం లభించేవిధంగా తప్పకుండా కృషి చేస్తానని అంజన్ కుమార్ యాదవ్ చర్చ్ పాస్టర్లకు హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహకులు అంజన్ కుమార్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మాజి కార్పొరేటర్ కల్పన యాదవ్, చర్చ్ పాస్టర్ స్యామ్ అబ్రహం, కాంగ్రేస్ పార్టీ బోరబండ డివిజన్ అధ్యక్ష్యులు బి.అశోక్ , నేతలు మోసిన్ ఖురేషి , ఎర్ర కృష్ణ కుమార్, వీర రాఘువ చౌదరి, లయన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



యూసఫ్ గూడ డివిజన్ వెంకటగిరి లో వెంకటగిరి వెల్ఫేర్ అసోసేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి వేడుకల్లో ఆదివారం అన్నదానం నిర్వచించారు. కార్యక్రమం లో జూబ్లీహిల్స్ మాజీ ఎంఎల్%వ%ఏ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ దివంగత మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత్ గోపి నాథ్, కార్యక్రమం లో బాలయ్య యాదవ్, సురేంద్ర యాదవ్, శ్రీశైలం యాదవ్ తఫితారులు పాల్గొన్నారు. **జూబ్లీహిల్స్: మేజర్ న్యూస్**

## అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్స్, కర్ణాటక విజేత, తెలంగాణ రన్నరప్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్ చాంపియన్‌షిప్ 2025 ఈ రోజు హైదరాబాద్ జిమ్‌ఖానా గ్రౌండ్స్‌లో విజయవంతంగా ముగిసింది. పురుషుల విభాగంలో కర్ణాటక 19–12 తేడాతో తెలంగాణపై విజయం సాధించి స్వర్ణపతకం గెలుచుకుంది. మహిళల విభాగంలో ఉత్తరప్రదేశ్ 20–0 తేడాతో కర్ణాటకపై ఘనవిజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది.పురుషుల బ్రాంజ్ మెడల్ పోరులో కేరళ 28–6 తేడాతో ఉత్తరప్రదేశ్‌ను ఓడించగా, మహిళల విభాగంలో మహారాష్ట్ర 6–0 తేడాతో కేరళపై విజయం సాధించింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్స్‌లో తెలంగాణ 20–19తో కేరళపై గెలవగా, కర్ణాటక 31–12తో ఉత్తరప్రదేశ్‌ను ఓడించింది. మహిళల సెమీఫైనల్స్‌లో ఉత్తరప్రదేశ్ 16–0తో మహారాష్ట్రను, కర్ణాటక 16–0తో కేరళను ఓడించి ఫైనల్స్‌కు చేరాయి.ఈ టోర్నమెంట్ ద్వారా అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ప్రాచుర్యం స్పష్టమైంది. అనేక రాష్ట్రాల జట్లు పాల్గొని ఉత్కంఠభరిత పోటీలతో ప్రేక్షకులను అలరించాయి.వాలెడిక్టరీ కార్యక్రమంలో ప్రసంగించిన ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ టోర్నమెంట్ క్రీడాకారుల పోటీ స్ఫూర్తిని మాత్రమే కాకుండా, క్రీడ మరింత విస్తరించి కొత్త ప్రతిభను వెలికి తీసే వేదికగా నిలిచింది” అని పేర్కొన్నారు.

# కవులలో ఆణిముత్యం తంగిరాల



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విశ్వ సాహితీ ఆధ్వ ర్యంలో అశోక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో కవి తంగిరాల చక్రవర్తి సంతాప సభ జరిగింది.కవులు రచయితలు ఈ కార్య క్రమం లో పాల్గొని తంగిరాలకు నివాళి అర్పించారు.

సాహిత్యానికి ఏంతో సేవ చేసిన తంగిరాల ఆదర్శం అని కూరచిందబరం అన్నారు. నేను ఉన్నానని ముందుకు వచ్చే సాహితీ కార్యకర్త చక్రవర్తి అని సీనియర్ జర్నలిస్ట్ జయ సూర్య అన్నారు.విశ్వ సాహితీ వెంట నిలబడింది తంగిరాల అని పేర్కొన్నారు.తంగిరాల కుటుంబం గొప్ప సంప్రదాయ కుటుంబం అని జయసూర్య పేర్కొన్నారు.జయ రాములు మాట్లాడుతూ ఆయన చూపిన ధర్మం చేసిన పనులు సజీవంగా ఉంటాయని అన్నారు. విశ్వ సాహితి ని ముందుకు తీసుకెళ్లాలని నిరంతరం తపన పడేవారని ఆచార్య సత్యమూర్తి అన్నారు.పద్మావతి మాట్లాడుతూ విశ్వ సాహితి ని కొనసాగించాలనే తపన పడ్డారని అన్నారు.విశ్వ సాహితికి తంగిరా లేక పోవడం తీరని లోటని అన్నారు. టి. గౌరీ శంకర్ మాట్లాడుతూ కవి నాటక రచయిత సాహితీ వేత్త తంగిరాల అని అన్నారు.తండ్రి పేరున 25 ఏళ్ళు నాటక ప్రతిభావంతులకు అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు. ఎన్ వీ రఘువీర్ ప్రతాప్ మిద్దె సురేష్ పాల్గొన్నారు. తంగిరాల కుమారుడు సాయి సుందర్ పాల్గొన్నారు.పులవర్తి కృష్ణ మూర్తి అమెరికా నుండి సంతాప సందేశం తెలిపారు

## విఘ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో అందరూ సంతోషంగా ఉండాలి: దొమ్మాటి సంతోష్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విఘ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో ప్రజలు అందరూ సంతో షంగా ఉండాలని బీజేపీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మా టి సంతోష్ కుమార్ అన్నారు. వినాయక్ నగర్ లైన్ నెంబర్ -28 లో శ్రీ వరసిద్ధి వినా యక అసోసియే షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాధుడి ప్రత్యేక పూజలో ఆయన పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో దొమ్మాటి పద్మ సంతోష్ కుమార్, వరసిద్ధి వినాయక అసోసియేషన్ కమిటీ సభ్యులు భిక్షపతి, మురళి,వెంకటేష్, సాయిభగవాన్, నరేష్, హైమద్, ప్రవీణ్, నరసింహ, రమేష్, ధర్మ, దేవేందర్, ఆంజనే యులు, భాస్కర్, ప్రశాంత్, పద్మ, అరుణ, లక్కీ స్వర్ణ, భారతి, శుభ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు



## సకల గణాధిపతి వినాయకుడిని పూజిస్తే అన్నింటా విజయం: కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సకల గణాధి పతి వినాయకుడిని పూజిస్తే అన్నింటా విజయం సిద్ధిస్తుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపా న్ని కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. గణనాధుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తో పాటుగా, కాంగ్రెస్ నాయకులను వెంకటేశ్వర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యు లు శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, హరికి షన్, జగదీశ్, వెంక



టేశ్వరనగర్ కాలనీ అధ్య క్షుడు బ్రహ్మయ్య, కాలనీ ప్రతినిధులు రాము, ప్రతాప్ సింగ్, ప్రసాద్, నర్సింగ్ రావు, శంకర్, శోభ, సునీత తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధి క్షమాపణ చెప్పాలి- గీతామూర్తి డిమాండ్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీహార్ లో చేపట్టిన యాత్ర లో ఒక స్థానిక కాంగ్రెస్ నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాతృ మూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా ఈ రోజు కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా ధర్నా ను బీజేపీ తల పెట్టింది. ఈ క్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ( ఆగస్టు 2020 - జనవరి 2024 ) , బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు శ్రీ మతి గీతా మూర్తి ని ఆమె నివాసం లో హౌస్ అరెస్ట్ చేసిన నేరెడ్ మెట్ పోలీసులు అరుణ, మమత లు. ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ తమ కాంగ్రెస్ నాయకుడు చేసిన దూషణలకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు

# కవితా గాన సిందూరం..!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్:లక్ష్మా రెడ్డి సైనికుడు జెండా ఆవిష్కరించారు.కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ / జనువాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవితాగాన సింధూరం- సైనిక వందనం కార్యక్రమం నిర్వహించారు.కవి సమాజ సేవకుడు జనవాడ రామస్వామి అనుముల ప్రభాకరా చారి పాండాల మహేశ్వర్ మిద్దె సురేష్ సాకేత సాయి రామ్ ప్రధ్యూమ్నా చారి ఎన్ వీ రఘు వీర్ ప్రతాప్ పాల్గొన్నారు. కందేపి పరమాత్మ పాల్గొన్నారు వీరసావర్కర్ నగర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు భారతమాతకు జేజేలు..జననీ జన్మ భూమిశ్చా..దేశ భక్తి గీతాలు స్ఫూర్తి నిచ్చాయి. సాయి కృతిక నాట్యం అలరించింది.20 పుస్తకాలు రచించిన డా. జనవాడ రామస్వామిని ఆత్మీయంగా సత్కరించారు.కవులను సన్మానం చేశారు.



## క్రికెట్ ఆడటమే కాదు, క్రికెట్‌ను మార్చేస్తున్నారు మహిళలు”

### ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు కే మోర్లాండ్

### హైదరాబాద్‌లో రేపు జరగనున్న ఇన్నర్ వీల్ ఛాంపియన్స్ క్రికెట్ లీగ్




హైదరాబాద్, మేజర్ న్యూస్‌బీ ఇన్నర్ వీల్ ఛాంపియన్స్ క్రికెట్ లీగ్ (ఐడబల్యూసీఎల్ ) నేడు యూసుఫ్‌గూడలోని శౌర్య కన్వెన్షన్లో జరగనుంది. భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మొహమ్మద్ అజరుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని మ్యాచ్‌లను ప్రారంభిస్తారు. నాలుగు జోన్ల జట్లు పోటీపడనున్నాయి. రెండు సెమీ ఫైనల్స్, ఒక ఫైనల్ మ్యాచ్ ఒకే రోజు జరుగుతాయి. ఈ వేడుకను డిస్ట్రిక్ట్ 315 నిర్వహిస్తోంది. శనివారం సాయంత్రం శౌర్య కన్వెన్షన్‌లో అద్భుతమైన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి స్థానిక వస్తువులు ప్రదర్శించిన “నయా బజార్” ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. “సునో సునో మేరివాజ్‌అసాధారణ పనులు చేసే సాధారణ మహిళలు” అనే ప్రత్యేక కార్యక్రమంలో ఇన్నర్ వీల్ మహిళల విజయ గాథలను ప్రదర్శించారు. అనంతరం గిన్నిస్ రికార్డు హోల్డర్ సాక్సోఫోన్ సుబ్బలక్ష్మి తన ఆల్-గర్ల్ బ్యాండ్‌తో సంగీత విన్యాసం చేసి ప్రేక్షకులను అలరించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు కే మోర్లాండ్ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడుతూ: “భారతదేశం ఒక అద్భుతమైన దేశం. భారత్, ఆస్ట్రేలియా రెండూ క్రికెట్ ఆడే దేశాలే. మహిళల క్రికెట్ ఇప్పుడు ఆటను కొత్త దిశలోకి తీసుకెళ్తోంది.ఇన్నర్ వీల్ ఇండియా అసోసియేషన్ అధ్యక్షురాలు జ్యోతి మహిపాల్ మాట్లాడుతూ, దేశంలోని పలు నగరాల నుండి 44 మంది మహిళలు తమ స్వంత ఖర్చులతో హైదరాబాద్ వచ్చి ఈ లీగ్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. భారతదేశంలో ఇన్నర్ వీల్ అసోసియేషన్కు సుమారు 58,675 మంది సభ్యులు, 27 జిల్లాల్లో 1,722 క్లబ్బులు ఉన్నాయి. మహిళల నాయకత్వం, సేవా కార్యక్రమాలు, క్రీడా ప్రోత్సాహం వంటి పలు రంగాల్లో ఈ సంస్థ విశేష కృషి చేస్తోంది.



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్ దర్శిం చుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్:**



మౌలాలి డివిజన్ పరిధిలోని ఉల్ఫత్ నగర్ లో శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని బీఆర్ఎస్ నాయకులు వంశీ ముదిరాజ్, మహ్మద్ ఉస్మాన్ దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వా హకులు, ప్రత్యేక పూజకు హజరైన ఆహుతు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్:**

# కృష్ణ నగర్ మట్టి గణపతి వద్ద భాగ్యనగర్ ఉత్సవం కమిటీ మహా హారతి

● గణేశ్ ఉత్సవాల ద్వారా మన సంస్కృతిక వైభవాన్ని చాటుదాం ● కొనండి స్వదేశీ నింపండి దేశ కీర్తి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మన సంకృతిక వైభవాన్ని చాటేందుకు గణేష్ ఉత్సవాల ద్వారా భాగ్యనగర్ ఉత్సవం కమిటీ మహా హారతి ద్వారా భక్తులకు అవగాహన కల్పిస్తుంది. యూసుఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో గత 15 ఏళ్లగా శ్రీ వాసవి యువజన సేవా సంఘం ఆధ్వర్యం లొన్నిర్వహిస్తున్న శ్రీ బాల వినాయక నవరాత్రి ఉత్సవం లలో సంస్కృతి సంప్రదాయ బద్దంగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రులకు భాగ్యనగర్ ఉత్సవం కమిటీ అభినందించి మహా హారతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో లో భాగ్యనగర్ ఉత్సవం కమిటీ సెంట్రల్ కమిటీ సభ్యురాలు డా.పద్మ వీరపనేని, భాగ్యనగర్ ఉత్సవం కమిటీ జూబ్లీహిల్స్ కన్వీనర్ లక్ష్మణ్, హరిణి పాల్గొని హారతి ఇచ్చారు. సెంట్రల్ కమిటీ సభ్యురాలు డా.పద్మ వీరపనేని మాట్లాడుతూ సామాజిక సమరత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వినియోగం, పౌర నియమావళి, కుటుంబ ప్రబోధన్ గురించి మాట్లాడారు. మహిళలు అందరు స్వదేశీ వస్తువులు వాడకం పై దృష్టి పెట్టాలని కోరారు. గత కొన్నేళ్లగా మీ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు తిలకిస్తున్నామని, చాలా అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమం లో సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ, సూర్యారావు, బుజ్జి, శ్రీనివాస్ రావు, ప్రసాద్ బాబు, మహేష్, యతిరాజ్, అనిల్, పి.నవీన్, సాయి, ఏ.నవీన్, రాజా, జగన్, రాజేష్, మణికంఠ, కిరణ్, బి,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గోపూజ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మహారాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో గోపూజా, హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్ , భక్తులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల రహిత క్యాంపస్ లక్ష్యం

### - విద్యార్థులలో అవగాహనకు చర్యలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల రహిత క్యాంపస్ తమ లక్ష్యమని మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ యాజులు మేదురి తెలిపారు. మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం చర్యలు చేపట్టామన్నారు. ఇకపై క్యాంపస్‌లో కఠిన నిబంధనలు అమలు చేయనున్నామన్నారు. తనిఖీలు నిర్వహించడం, ప్రవేశ ద్వారాల వద్ద కఠిన భద్రతా చర్యలను అమలు చేయనున్నట్లు తెలిపారు. దర్యాప్తులో ఉన్న సంఘటనలు మా క్యాంపస్ వెలుపల జరిగాయన్నారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఎటువంటి మాదకద్రవ్యాలు కనుగొనబడలేదన్నారు. హైదరాబాద్‌లోని పలు విశ్వవిద్యాలయాలలో యువతను ప్రభావితం చేస్తున్న నగరవ్యాప్త సమస్యలో ఇది ఒక భాగంగా కనిపిస్తోందని తెలిపారు. ఈ సమస్య ఒక విశ్వవిద్యాలయానికి పరిమితం కాకుండా, నగరంలోని అనేక విద్యా సంస్థల్లో వ్యాప్తి చెందిందన్నారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల బలహీనతలను ఆసరాగా చేసుకొని భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారని వాపోయారు. హైదరాబాద్‌లోని అన్ని విద్యా సంస్థలు ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ఒకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషి ద్వారా మాత్రమే విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని ఇవ్వగలమన్నారు. విద్యా సంస్థలు ఐక్యంగా కృషి చేయడం ద్వారా ఈ సమస్యను రూపుమాపగలమన్నారు.

# ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

## 62 లక్షలతో పూర్తి చేసుకున్న అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్‌బి నగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో 62 లక్షల వ్యయంతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. 32 లక్షలతో కొత్త సి సి రోడ్లు, 8 లక్షలతో సీవరేజ్ డ్రెయిన్, 10 లక్షలతో ఓపెన్ జిమ్, 12 లక్షలతో ఫుట్‌పాత్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ %-% ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎల్‌బి నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ మధు యాస్కి సహకారంతో కోట్ల రూపాయల నిధులు సేకరించి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో చిల్డ్రన్ ప్లే పార్క్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ అభివృద్ధికి సహకరిస్తుండటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాలనీలో ఎవరూ రోడ్లపై చెత్త వేయకూడదని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జ్యోతి రెడ్డి, ప్రవీణ్ ,జూపల్లి ,అనూష ,లక్ష్మి, శమంత ,వెంకటేశ్వరరావు ,ప్రభాకర్ చారి, రామలింగ చారి ,మానస ,అనురాధ, భాగ్యమ్మ ,యశోద ,రూప, కళావతి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సాగిన హెూమియోపతి వైద్యంపై స్మారక ప్రసంగాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కందుల వెంకట నర్సింగ రావు, మాణిక్యం స్మారక ప్రసంగం, డా.గౌరీబాయి కీర్తనే స్మారక ప్రసంగం ఆదివారం స్థానిక జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ఘనంగా జరిగాయి. స్టార్ హెూమియోపతి అధినేత డా.కె.యస్ .గుప్త, రత్నమాల లు ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ గా వ్యవహరించారు. గోవా నుండి వచ్చిన ప్రముఖ హెూమియో వైద్య నిపుణుడు, ప్రపంచ ప్రఖ్యాతి వక్త డా.అశోక్ బోర్కర్ , హెూమియోపతిలో దీర్ఘ కాలిక వ్యాధులు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు నివారణకు వీలు కాని ముదిరిన వ్యాధులకు చికిత్స , నిర్వహణ గురించి విపులంగా చర్చించారు. హెచ్. ఎం. ఎ.టి. అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేయగా , ప్రధాన కార్యదర్శి డా జి. దుర్గాప్రసాద్ రావు వారు నిరంతరం అందిస్తున్న వైద్య సేవలు , ఇతర కార్యక్రమాల గురించి ప్రసంగించారు. స్మారక ఉపన్యాసం గురించి డా. వేణుగోపాల్ గౌరీ మాట్లాడగా, డా. గణేష్ ఆచారి డా .అశోక్ బోర్కర్ ని పరిచయం చేసారు. డా. అశోక్ బోర్కర్ ప్రసంగంలో అడ్వాన్స్ పాథాలజికల్ కండిషన్స్ లో హెూమియోపతి చికిత్స, పద్ధతులు , నిర్వహణ పై తనకున్న అపార అనుభవాన్ని , దశాబ్దాల క్లినికల్ జ్ఞానాన్ని తెలియజేశారు. పి.సి.ఒ.డి , థైరాయిడ్ డయాబెటిస్, పైలో నెఫ్రైటిస్ , ఎ వాస్క్యులర్ నెక్రోసిస్ ఆఫ్ ది హిప్, హెపాటిక్ ఎన్సిఫలోపతి, క్యాన్సర్ మున్నగు సంక్లిష్టమైన కేసుల్లో హెూమి యోపతి చికిత్సతో మెరుగైన ఫలితాలను సాధించ డం, వాటి నిర్వహణ గురించి వివరించారు. ఉద యం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ ప్రసంగాలలో యువ డాక్టర్లు పాల్గొని తమ అభిప్రా యాలను సైతం సీనియర్ వైద్యులతో పంచు కున్నారు, సందేహాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డా. బోర్కర్ కూతురు డా. సిమ్రాన్ అశోక్ బోర్కర్ , స్పాన్సర్ , డా. కె. యస్. గుప్త , హెచ్. ఎం. ఎ. టి ఉపాధ్యక్షులు డా. ఆనంద్ రావు మెంగ్జి, ఇతర గవర్నింగ్ సభ్యులు, టెక్నికల్ అడ్వైజర్ డా.సి.వి. స్వామి ,సంయుక్త కార్యదర్శి డా. అన్నపూర్ణ మంత ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కె. చాముండేశ్వరి నగరానికి చెందిన హెూమియో ప్రాక్టీషనర్స్, హెూమియో కాలేజీల ప్రొఫెసర్స్ ,పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్లు , హెూమియో వైద్య విద్యార్థులు అనేక మంది హాజరు అయ్యారు.



## నర్తనశాల పద్య నాటక ప్రదర్శన..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నవగ్రంథీ కల్చర్ల అసోసియేషన్ 27వ వార్షికోత్సవ సందర్భంగా నర్తనశాల అనే నాటకాన్ని ప్రదర్శించారు.నేషనల్ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఈ నాటకాన్ని ప్రదర్శించారుదానికి ముఖ్యఅతిథిగా ఎల్ఐసి అధ్యక్షులు పెద్దిరాజు ప్రధాన కార్యదర్శి సూరిబాబు కమిటీ సభ్యులందరూ ముఖ్యఅతిథిగా విచ్చేసి నటీనటులను సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా నవగ్రంథీ కల్చర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం అర్జున్ రావు మాట్లాడుతూ నవగ్రంధి కల్చర్ అసోసియేషన్ 27 వార్షికోత్సవం పద్య నాటకం మా వంతు కృషి చేస్తున్నాము ఈ నవగ్రంధి కల్చర్ అసోసియేషన్ వారికి నంది అవార్డు గరుడవార్డు అవార్డుసు ఇంకా ఎన్నో పరిషత్తులో పాల్గొని అనేక బహుమతులు సాధించి ఉన్నారు నాటకం ఆద్యంతం అలరించింది

# మల్కాజిగిరిలో తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘానికి స్థలాన్ని కేటాయించాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్కాజ్గిరి నియోజకవ ర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, భూకేటాయింపులు, ప్రజావసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజక వర్గం లో బ్రాహ్మణ కుటుంబాలు వారు ఎక్కువగా ఉన్నారని, వివాహాలు, ఇతర సామాజిక కార్యక్రమాల నిర్వహణ కోసం బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం అవసరమన్నారు. పేద బ్రాహ్మణులకు ఇది ఎంతో ఉపయోగ పడు తుందని తెలిపారు. ఒకే స్థలంలో వీరి అవసరాలను తీర్చే సదుపాయాన్ని కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, వెంటనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేత హర్షణీయం

### కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ, స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేసే బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం హర్షణీయమని బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ హర్షం వ్యక్తంచేశారు. ఈ చర్యలు తీసుకొన్నందుకు లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, టీ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ కు బీసీల తరఫున అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఈ చర్యలతో మరోసారి రుజువైందని ఆయన పేర్కొన్నారు.

# శ్రీనిక మహతి గణేశ పంచ రత్నం ఘనం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చవితి పండుగ సందర్భంగా అనేక పాటలు విడుదల అయ్యాయి. వాటిలో మధుర గాయని శ్రీనిక మహతి పాడిన గణేశ పంచరత్నం నాణ్యంగా ఉంది. మహతికి సంగీతంలో అవగాహన గానంలో తెలుస్తోంది. నిరంతర సాధన వలన ఉచ్చారణ బావుంది. హాయిగా వినసొంపుగా ఉంది. మంచి బిగి ఉన్న గాత్రం. ఇప్పటికే చాలా మంది ప్రముఖ గాయనీ గాయకులు పాడిన ఈ గణేశ పంచరత్నం అందుబాటులో ఉన్నప్పటికీ, మహతి పాడిన ఈ గణేశ పంచరత్నం, సంప్రదాయ బాణీలోనే ఉంటూ, ఆధునిక ఫ్యూజన్ శైలి కూడా స్పృశించడంతో కొత్త పరిమళాలు వెదజల్లుతుంది. ఇలాంటి పాటలు పాడుతున్నప్పుడు మాతృక గాన దిగ్గజం భారత రత్న యం.యస్.సుబ్బులక్ష్మి గారు పాడిన పాట వెంటనే స్ఫురణకు వస్తుంది. కానీ, తన సంగీత సాధనతో స్పష్టోచ్చారణతో శృతి శుభకంగా పాడటంలో మహతి ప్రతిభ తెలుస్తోంది. ఈ గణేశ పంచరత్నం, ఒక్కొక్కటి ఒక్కొక్క రాగంలో కూర్చబడింది. హంసధ్వని రాగంలో మొదలై మలహరి, కల్యాణ వసంత, కుంతలవరాళి, మధ్యమావతి రాగాలలో సాగుతుంది. రాగ ఛాయ మహతి గాత్రంలో స్పష్టంగా తెలుస్తోంది. వైవిధ్యమైన ఇంటర్లూడ్ లతో పాటు కోరస్ కలపడం వినూత్నం. ఇలాంటి పాటకు కోరస్ అవసరం ఉండదు. కానీ ఒక అదనపు సొగసు కోసం ప్రయత్నించినట్లు తెలుస్తోంది. శ్రేయశ్రీ, నాగవైష్ణవి కోరస్ సహకారం బావుంది. మనోజ్ శర్మ మెలోడీ కృషి బావుంది. రెండవ చరణంలో చివరగా వచ్చే పరస్పరం నిరంతరం వాక్యాన్ని వాయిద్య సంగీతం అధిగమించింది. కోరస్ లో కూడా చివరి పదాలు తెలుసుకోవడం కష్టమే. మధ్యమావతిలో వచ్చే ఐదవ చరణం చివరిలో వచ్చే తమేకదంతమేవ తం విచింతయామి సంతతం వాక్యాలను వాయిద్య సంగీతం అధిగమించినట్టుంది. మిక్సింగ్ లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలేమో. సంగీత రంగంలో అనుభవశాలి జోశ్యభట్ల సహాయం ఉన్నట్లు తెలుస్తోంది. మ్యూజిక్ కంపోజ్ చేసిన అఖిల్ చంద్ర వాయిద్యాల కూర్పు బావుంది. రాగం మారినప్పుడు సరైన వాయిద్యాన్ని ఎన్నుకోవడం సృజనాత్మకంగా ఉంది వీడియో చిత్రీకరణ బావుంది. డీ ఓ పీ. మనోహరంగా ఉంది. ఎడిటింగ్ చక్కగా కుదిరింది. షాట్ డివిజన్ చాలా బావుంది. ఈ వినాయక చవితి పండుగకు శ్రీనికమహతి గణేశ పంచరత్నం పాటతో పండుగ శోభ సంతరించుకుంది. భక్తి పరిమళాలు వెదజల్లింది. అనేక అభినందనలు గా ఈ గానం సాగింది. బుర్రా మోహనకృష్ణ. ఏంకర్ గా వ్యవహరించారు.

## నార్త్ జోన్ పరిధిలోని వినాయక మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం రాత్రి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్తోకల్సి బోయిన్పల్లి,తుకారంగేట్,బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి, అక్కడి నిర్వాహకులతో ప్రత్యేకంగా పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ను,డి.సి.పి.,ఏ.సి.పి.లు,ఇన్స్పెక్టర్లను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జోన్ ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,పోలీసులు పాల్గొన్నారు.

## మాపుల్ హెూమ్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



హైదరాబాద్, మేజర్న్యూస్ : మాపుల్ హెూమ్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ ఎఎస్ రావు నగర్లో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాలనీ నీ సందర్శించి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు గారు %దీ=ూ% పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి ,కుమార స్వామి,బాల రాజు , రామ తులసి,రహీం మాపుల్ హెూమ్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి SN chary, కందుకూరి శ్రీనివాస్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రి పూజలో పాల్గొన్న బీజేపీ రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ఆది వారం రోజున వారాసిగూడా బౌద్ధనగర్, పార్సిగుట్ట అశోక్ నగర్, అంబర్ నగర్, తదితర ప్రాంతాలలో వినాయక మండపాలలో పూజలు నిర్వహించి అన్నదానం లో పాల్గొన్న కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ డివిజన్ బీజేపీ మాజీ కార్పొరేటర్ శ్రీమతి స్వరూప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా హెచ్.ఏ.ఎల్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు, కార్పొరేటర్ జూపల్లి, కంచనపల్లి నాగరాజులు హాజరయ్యారయ్యారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తిరుపతి రావు, వసంత రావు, లక్ష్మణ్ కుమార్, రమేష్ రెడ్డి, శివ సుందర్, సురేష్ సోమేశ్వర్రావు శంకర్ రావు, శ్రీనివాస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ఉండాలి : మాజీ కార్పొరేటర్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రజలందరిపై గణనాథుని ఆశీస్సులు ఉండాలని అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు. ఎస్ఆర్ నగర్లోని వెంకటేశ్వర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆమె ఆదివారం సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ ప్రతి ఏడాది గణపతిని కొలువుదీర్చి భక్తిశ్రద్ధలతో పూజిస్తామన్నారు. ప్రతి వీధిలో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ప్రజలంతా ఎటువంటి భేదాలకు తావులేకుండా పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ ఏడాది కూడా స్వామివారి అనుగ్రహం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు కూతురు నర్సింహ తో పాటు తదితరులున్నారు.

సూర్య

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# కొండపి యస్ వి గణేష్ బాబు కు తెలుగు తేజం అవార్డ్ !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కత్తి మండ ప్రతాప్ కుమార్ శ్రీ శ్రీ కళావేదిక వారి తెలుగు భాష దినోత్సవ , తెలుగు వాడుక భాష పితామహుడు శ్రీ గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో డాక్టర్ శాంతా భాయి అధ్యక్షతన తెలుగు తేజం అవార్డు మహోత్సవం ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందకుమార్ విచ్చేసి తన సందేశాన్ని తెలుగు భాష దినోత్సవం గురించి, తెలుగు భాష ప్రాముఖ్యత తెలియచేశారు.గణేష్ బాబు తెలుగు భాషలో 30 గ్రంథాల ముద్రణకు, మరుగున పడిన పాత గ్రంథాల పునరుద్ధరణ కు తన స్వార్జిత విత్తంతో సహాయం, సంపాదకుడుగా పలు గ్రంథాలకు వ్యవహరించారు, తెలుగులోనే మాట్లాడుతూ, తెలుగు భాష ప్రాముఖ్యతను ఎలుగెత్తి చాటుతునందుకు తెలుగు తేజం అవార్డ్ తో సత్కరించడం జరిగింది. గతంలో కూడా గణేష్ బాబు సాహితి కృషి పుంగవ బిరుదు తో సత్కరించడం జరిగింది. గణేష్ బాబు మాట్లాడుతూ తెలుగు భాషకు సేవ చేయడం అంటే కన్న తల్లిదండ్రులు సేవే అని , దేశ సేవ అని, నన్ను ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళావేదిక యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వినూత్నం ప్రయోగాత్మకం అనంతనాదం సంగీతోత్సవం



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 31 : వినూత్న ప్రయోగాత్మకంగా అనంత నాదం సంగీతోత్సవం నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, శ్రీ రాఘవేంద్ర మిషన్ చారిటబు ల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అనంతనాదం కార్యక్రమం రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్, ప్రముఖ సినీ నటుడు ఆనంద్ చక్రపాణి, తబలా మాస్టర్ విశ్వనాథం, డాక్టర్ జైస్వాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగీతం శాంతి సామరస్యం, మానసిక శ్రేయస్సు చేకూర్చడంలో దోహదపడుతున్నా యన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం నుండి తబల వాయిద్యంలో డిప్లొమా పూర్తిచేసిన ప్రముఖ యువ తబల కళాకారుడు ఎం. రాఘవేంద్ర నిర్వహణలో రూపొందించినదే అనంతనాదం అని పేర్కొన్నారు. అనంతనాదం మిషన్ ద్వారా ప్రపంచశాంతిని పెంపొందించడమే తమ లక్ష్యమని కళాకారుడు రాఘవేంద్ర వివరించాడు. మొట్టమొదటిసారిగా సంగీతలోకంలో పంచభూతాలైన భూమి నుండి ప్రారంభించి జలం, అగ్ని, వాయువు, ఆకాశం సాక్షిగా సాగే అనంతనాదం తబల, వేణువు, సితార్, కీబోర్డ్, స్వరగాత్రం సమ్మిళిత సంగీత స్వరాలని రాఘవేంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు చంద్రశేఖర్, కృష్ణారావు, చంద్రకాంత్, ఉమా జైశ్వాల్, సీనియర్ ఆర్టిస్ట్, రాఘవేంద్రస్వామి ఉపాసకుడు ఎం. సీతారామ్ పాల్గొన్నారు.

# పలు మండపాలలోని గణనాథులని దర్శించుకున్న శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాల భాగంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వివిధ కాలనీల సభ్యులు, పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గండిమైసమ్మలోని గాయత్రి నగర్ లో కాలనీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అర్కల అనంత స్వామి, షమీర్పేట్ హనుమంత్ రావు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్యాక్స్



డైరెక్టర్ జీతయ్య, నాయకులు, కాలనీల సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: ఉద్యోగంలో సేవలందించిన వారికి ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని టీజీఎస్పీడీసీఎల్ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈ వి.వెంకన్న అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో విద్యుత్ శాఖ ఉద్యోగులు పాత్ర ఎంతో ఉందని ఆయన పేర్కొన్నా. 1104 యూనియన్ సిటీ -2 డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్లిగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యానగర్ సెక్షన్ సిటీ-2(ఎఫ్ఎం- 2) ఎం. వెంకటేశ్వర రావు పదివీ విరమణ సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య మా అతిథిగా హాజరైన ఎస్ఈ పి. వెంకన్న, అజామాబాద్ డీఈ కమల్కుమార్, ఏడీఈ శ్రీనివాస్లు హాజరైన వెంకటేశ్వర రావు దంపతులును ఘనంగా సన్మానించారు. 1104 డివిజన్ యూనియన్ అధ్యక్షుడు పి.ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కార్యదర్శి ప్రభాకర్, రీజనినల అధ్యక్షుడు, కార్యదర్శి టి. అంజిరెడ్డి, వరప్రసాద్, కే.సత్యశీలా రెడ్డి, ఎ.కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, బివి శర్మ, అనిల్ కుమార్,

# నిమజ్జనానికి బండ చెరువుకు తరలిన గణనాధుడు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ సందర్భంగా మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్టేషన్ వద్ద నెలకొల్పిన గణనాధుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులు గణనాధుడి విగ్రహాన్ని ఆదివారం బండ చెరువుకు తర లించి, నిమజ్జనం చేశారు. ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సీఐ, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు



## దృష్టిని మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసిన వారసిగూడ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మాంసం దుకాణంలోనున్న కత్తులను ఇతర సామాగ్రిని ఏత్తుకెళ్ళి తప్పించుకుని తిరుగుతున్న ఓ నిందితుడిని వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఈస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.....చ ంచల్గూడ చౌనీలోని ఎల్.ఎన్.నగర్ మహమ్మదీయా మజీద్ ప్రాంతానికి చెందిన మాంసం అమ్మే కార్మికులు గౌస్ ఖాన్ (33),ఈనెల 26వ తేదిన సాయంత్రం నిందితుడి ఓ మాంసం దుకాణంలోకివెళ్ళి అక్కడినుంచి కత్తులను,ఇతర సామాగ్రిని తస్కరించి పరారీఅయ్యాడు. దుకాణాదారుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన తమ పోలీసులు సి.సి. కెమెరాలను పూర్తిగా పరిశీలించి,ధర్యాప్తును వేగవంతం చేసినట్లు డి.సి.పి. తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఆదివారం వారసీగూడ చౌరస్తావద్ద నిందితుడు అనుమానస్పదంగా వెళ్ళుతుండగా, అతన్ని అరెస్టుచేసి,అతనివద్దనుంచి రెండు మాంసంను కట్ చేసే రెండు పెద్ద కత్తులను,బ్లూ షార్ట్,ఓ వైర్లెస్ సెట్ ఆఫోఫేల్గ్మేక్,మొబైల్ ఫోన్,వివో,రూ.4,300ల నగదు,ఓ బైక్ను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసులో అదనపు డి.సి.పి.జె. నర్సయ్య,చిలకలగూడ డివిజన్ ఏ.సి.పి.ఏ. శశాంక్రెడ్డి,ఇన్స్పెక్టర్ ఏ. మధుసూదన్రెడ్డి,డి.ఐ. ఏ. పురేందర్రెడ్డి,ఎస్.ఐ.లు కె. గోపాల్, టి. సుధాకర్తోపాటు పోలీస్ సిబ్బంది మహ్మద్ గాలేబ్, మహ్మద్ దస్తగిర్, ఎస్. వేణు,జి. రజితలు పాల్గొన్నారు.ఈ కేసును ఎంతో చాకచక్యంగా ఛేధించి,నిందితుడిని పట్టుకున్నందుకు వారందరికి తగిన రివార్డును అందిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు.

## నివేదితకు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శిఖర ట్రాంక్విల్ కమ్యూనిటీలోప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక వేడుక ఘనంగా జరుగుతున్నాయి.బాల గణేశా ప్రతిమలను కూడా అందజేశారు.భక్తి గీతాలు / కల్చరల్ ఈవెంట్స్ .ఆటా పాటలతో వేడుకలు ఘనంగా జరిగాయి. టీ వీ నివేదిత ( అడ్వకేట్ ) క్లాసికల్ డాన్స్ సమ్మోహనంగా సాగింది.రవీందర్ రెడ్డి లావణ్య రెడ్డి విజయ లక్ష్మిలు నివేదితను సత్కరించారు.:

## ప్రజల కోసం పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు!-

### వెంకన్నకు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉద్యోగంలో సేవలందించిన వారికి ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని టీజీఎస్పీడీసీఎల్ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈ వి.వెంకన్న అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో విద్యుత్ శాఖ ఉద్యోగులు పాత్ర ఎంతో ఉందని ఆయన పేర్కొన్నా. 1104 యూనియన్ సిటీ -2 డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్లిగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యానగర్ సెక్షన్ సిటీ-2(ఎఫ్ఎం- 2) ఎం. వెంకటేశ్వర రావు పదివీ విరమణ సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య మా అతిథిగా హాజరైన ఎస్ఈ పి. వెంకన్న, అజామాబాద్ డీఈ కమల్కుమార్, ఏడీఈ శ్రీనివాస్లు హాజరైన వెంకటేశ్వర రావు దంపతులును ఘనంగా సన్మానించారు. 1104 డివిజన్ యూనియన్ అధ్యక్షుడు పి.ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కార్యదర్శి ప్రభాకర్, రీజనినల అధ్యక్షుడు, కార్యదర్శి టి. అంజిరెడ్డి, వరప్రసాద్, కే.సత్యశీలా రెడ్డి, ఎ.కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, బివి శర్మ, అనిల్ కుమార్,

# చిత్రపురి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ








హైదరాబాద్, మేజర్ న్యూస్: చిత్రపురి సొసైటీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ వల్లభనేని ముందుచూపుతో ఏర్పాటైన చిత్రపురి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. ఆగస్టు 31న నిర్వహించిన ఆర్.జె. ఇంటర్ స్కూల్ స్కేటింగ్ పోటీలు లో చిత్రపురి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయాలు సాధించారు. 7వ తరగతి విద్యార్థి సాయి ద్రుణిత్, 6వ తరగతి విద్యార్థిని అలీనా తమ విభాగాల్లో మొదటి స్థానాలు సాధించగా, 6వ తరగతి విద్యార్థి ఉద్భవ్ రెండవ స్థానం పొందారు. అనేక పాఠశాలల విద్యార్థులతో పోటీపడి విజయం సాధించిన చిత్రపురి విద్యార్థులు అందరి దృష్టిని ఆకర్షించారు. విజేతలకు చిత్రపురి పబ్లిక్ స్కూల్ కుటుంబం హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, స్కేటింగ్ ట్రైనర్ ప్రశాంత్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపింది.

## పూజలు...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: త్రిశూల్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తేజ గారి ఆధ్వర్యంలో వినాయకుడు ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా బి సి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారిని ఆహ్వానించి గణేశ చారి జయలక్ష్మి దంపతులచే పూజా కార్యక్రమం ఆకుల రాము వారి సతీమణి అర్చన చేయబడింది ఈ కార్యక్రమంలో కొందారం అరవింద్ కుమార్ మద్దోజు శ్రీహర్ష ముఖేష్ అభిషేక్ అక్షయ్ ఆర్యన్ వినయ్ అభినవ్ సాయి శ్రీకాంత్ కాలనీ పెద్దలు యాదగిరి గారు మహిళా సంఘం నాయకురాలు స్వర్ణలత స్రవంతి నిహారిక లహరిక లక్ష్మమ్మ అసోసియేషన్ పెద్దలందరూ కలిసి బీసీ కుల సంఘాలు చేసి చైర్మన్ కుందారం గణేష్ చారి దంపతులు జయలక్ష్మి సన్మానించారు

## కలర్ ఛాంప్ 2025: "నా నగరం హైదరాబాద్ 2050లో" అనే అంశం పై 570 చిన్నారుల ఊహా చిత్రాల పోటీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్లోబల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ ఛాంప్ 2025లో నగరంలోని 570 మంది చిన్నారులు "నా నగరం హైదరాబాద్ 2050లో" అనే థీమ్ పై తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ అతి పెద్ద ప్రాంతీయ స్థాయి ఆర్ట్ పోటీ శంషాబాద్‌లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది, ఇందులో నగరంలోని 26 కేంద్రాల నుంచి చిన్నారులు పాల్గొన్నారు.పిల్లలకు స్క్రీన్ ఆధిపత్యం ఉన్న ఈ రోజుల్లో, చిత్రలేఖనం వారిలో ఉత్తమమైన శ్రద్ధను కలిగించడమే కాకుండా, భావోద్వేగాలను, సృజనాత్మకతను పెంపొందించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ప్రదర్శన లో పాల్గొన్న 9 ఏళ్ల కేతన్ తన చిత్రంలో 2050లో చార్మినార్ సన్‌గ్లాసులు కర్తున్నట్లు చూపించి, భవిష్యత్ ఉష్ణోగ్రతలు గ్లోబల్ వార్మింగ్‌ను సూచించిన సందర్భం ప్రత్యేకంగా ఆకర్షించింది.పోటీలో పిల్లలు ఎన్నో వినూత్న అనుభూతి, ఊహలను చిత్రలేఖనం ద్వారా వ్యక్తపరచారు. ఉదాహరణకు ఎగిరే ఆటోలు, రోబో పోలీసులు, డ్రోన్ ద్వారా బిర్యానీ డెలివరీ, గాలిలో ఎగిరే కార్లు, రోబో కుక్కల స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ మొదలైనవి చూపించారు.సిప్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ విక్టర్ ఈ సందర్భంగా స్కూల్ తర్వాత స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలపై ప్రస్తుతం విధించబడిన జీఎస్టీని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ , "ఆర్ట్, అబాకస్, డాన్స్, మ్యూజిక్, యోగా, లాంగ్వేజెస్ లాంటి స్కిల్స్ భవిష్యత్తు అభివృద్ధికి అవసరం. ఈ కార్యక్రమాలపై జీఎస్టీ మినహాయింపు ఇవ్వనట్లైతే మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఈ కళలను నేర్చుకునే అవకాశాలు తరిగిపోతాయన్నారు.శైలజా రెడ్డి, మెరిడియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించేందుకు చిత్రలేఖనం ఇంత సుదీర్ఘంగా దృష్టి కేంద్రీకరణకు దోహదం చేస్తుందని, ఫిన్లాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో పిల్లల సామాజిక మీడియా వాడకంపై నియమావళులను ఉదాహరించారు.ఈ పోటీ చిన్నారుల ఊహాశక్తి, సృజనాత్మకతకు వేదికగా నిలిచింది. అక్టోబరులో చెన్నైలో జరగబోయే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో తెలంగాణ తరపున స్థానీయ స్థాయి విజేతలు ప్రాతినిధ్యం వహించనున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా... రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, వారి అనుచరులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పైన, వారి తల్లిపైన చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం మల్కాజిగిరి ఓబీసీ మోర్చా కన్వీనర్ పి.కిర ణ్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి,మౌ లాలి సంతోషిమా చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్, బీజేపీ జిల్లా కోశాధికారి జీడి. బాలచందర్ గౌడ్,ఓబీసీ మోర్చా కన్వీనర్ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రిపైన వ్యక్తి గత విమర్శలు, కుటుంబ సభ్యులపైన అస భ్యకర వ్యాఖ్యలు చేయడం మంచి పరిణా మం కాదన్నారు. సమాజాన్ని తప్పు దోవ పట్టించడమేనని అన్నారు. ఈ కార్యక్రమం లో మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు ఉడత నవీన్, దొమ్మాటి సంతోష్ కుమార్, జక్కుల కిరణ్ ముదిరాజ్, వెంకటేష్ నేత, మహేష్, జాంగిర్, శ్రీనివాస్ ముదిరాజ్, రాచకొండ మహేష్, అరవింద్ యాదవ్, ఒగ్గు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ పురపాలక బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి డి విగ్నేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అరాచకం అవినీతి, తీవ్రవాదులకు స్వావరం కాంగ్రెస్ హటావో దేశ్ బచావో అని నినదించారు. అనంతరం బీజేపీ మున్సిపల్ కార్యాలయంలో ప్రధాని మోడీ మన్ కి బాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తురాయి భాను గౌడ్, దమ్మగారి సీతారాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, ఉపాధ్యక్షురాలు ఎన్ రోజా, కోశాధికారి కొమ్ము ప్రశాంత్, సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,



ఆర్ నర్సింహా చారీ, యశ్వంత్ రెడ్డి, నామాల శ్రీకాంత్ నేత, ఆకుల విజయ్, దశరథ్ యాదవ్, ఆకుల యశ్వంత్, క్యాసారం శ్రీనివాస్ యాదవ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు పి మాధవరెడ్డి, అందె అశోక్, క్యాసారం గణేష్, గాగిల్లాపూర్ చిన్న, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని గణనాధులకు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ప్రత్యేక పూజలు

### భక్తులకు అన్న ప్రసాద వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, హరిహరపురంకాలనీ, గౌతమినగర్ కాలనీ, బిఎన్‌రెడ్డినగర్ పోచమ్మగుడి ప్రాంతం, స్నేహమైయినగర్‌కాలనీ, బిఎన్‌రెడ్డినగర్ ఆడిటోరియం, సిబిఐ కాలనీ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, సామనగర్ కాలనీ, పాపిరెడ్డి కాలనీ, గాయత్రినగర్ కాలనీ, భవానిఎన్‌క్లేవ్, వెంకటేశ్వర కాలనీ యూత్ అసోసియేషన్, విజయపురి కాలనీ ఫేస్-2, సౌభాగ్యనగర్ కాలనీ, మైల్ స్టోన్ కాలనీ, తదితర కాలనీలలో డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో ఆయన పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు మనోజ్ గౌరిశెట్టి, పి. క్రిష్ణ, ఇ నర్సింహ్మ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కె.యం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని విమానపురి కాలనీల ఆదివారం సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విమానపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుధాకర్ గౌడ్, సలహాదారులు జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి జిట్టా బలవంత్ రెడ్డి, కోశాధికారి అరుణ్ కుమార్, కృష్ణ గౌడ్, బలరాం రాజు, రామారావు, హనుమంతరావు, సాయి, మనీ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

## త్రినేత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాధుని అన్నదాన కార్యక్రమంలో స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్ కుమార్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేజ్ – 2లో త్రినేత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని మటపాన్ని నిర్వాహకుల ఆహ్వానం మేరకు స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్ కుమార్ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సంతర్పన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వట్టపు ప్రభాకర్‌రావు సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గణనాధుని నవరాత్రి ఉత్సవాలు వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ కాలనీలలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయని, దీంతో వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాలలోని కాలనీలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయన్నారు. గణనాదుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్సవాలలో భాగంగా నవరాత్రులు నిష్టతో పూజించిన గణనాధుని నిమజ్జనం కార్యక్రమం శాంతియుతంగా ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముద్దగౌని సుమన్‌గౌడ్, త్రినేత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వరుణ్ డెవలపర్స్ గణనాధునికి ఎసిపి కాశిరెడ్డి ప్రత్యేక పూజలు

## ఎసిపి ని శాలువాతో సత్కరించిన సిఎండి డా. కె. రమేష్ నాయుడు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురంలోని వరుణ్ డెవలపర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుడి మంటపాన్ని వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి సంతర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. కె. రమేష్ నాయుడు ఆహ్వానం మేరకు గణనాధుని సందర్శించిన ఎసిపిని సాదరంగా ఆహ్వానించిన డా. రమేష్‌నాయుడు ప్రత్యేక పూజల అనంతరం ఎసిపిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ డెవలపర్స్ మార్కెంటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాధుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

## ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకులు ఐనాల వినయ్ పటేల్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఆది పూజ్యుడైన విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఎన్..ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకులు ఐనాల వినయ్ పటేల్ ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని వాడ వాడలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల వాసులు, ఉత్సవ నిర్వాహకుల ఆహ్వానం మేరకు వినయ్ పటేల్ ఆదివారం డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ కాలనీ, హరిహరపురం కాలనీ, బిఎన్‌రెడ్డినగర్ కాలనీలలోని గణనాధులను సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు వినయ్ పటేల్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



# శ్రీనివాసపురంలో ఆకట్టుకున్న శ్రీ మహాలక్ష్మి అష్టకం ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ లో గణపతి నవరాత్రుల సందర్భంగా శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్ వారి ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం, శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం వారు సంయుక్తంగా నిర్వహించిన శ్రీ మహాలక్ష్మి అష్టకం ప్రవచనం ఆహుతులను ఆలరించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రవచన కర్త అన్నంరాజు ప్రభాకర్‌రావును ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.విఆర్.కె మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆహార ఇందన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషినికల్సికచ్‌కు నేరుగా నగరంనుంచి రైలు నడపాలంటూ వినతిపత్రం అందజేత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః ఆల్ ఇండియా ఓల్డ్ టెంపుల్ రెన్నోవేషన్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ,ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ కార్యదర్శి రిధేష్ జాగిర్దార్, డా. సమతా,దినేష్ గోసర్‌లు, మంత్రి ప్రహ్లాద్ జోషిని ప్రత్యేకంగాకల్సి హైదరాబాద్‌నుంచి నేరుగా కచ్ (గాంధీ ధామ్,భుజ్,నలియా ఏయిర్‌బేస్)కు రైలును ప్రారంభించేందుకు తగిన సహకారం అందించాలని వారు కేంద్ర మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# సిద్ధంశెట్టిలో ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని సిద్ధంశెట్టి అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే గోపాల్.బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయసింహ, పార్టీ సీనియర్ నాయకుడు నాయకులు ముఠా నరేష్, నాయకులు, అపార్ట్మెంట్ వాసులు కుమార్ స్వామి, జితేందర్ ,సుబ్బరాయుడు విజయ్ లక్ష్మి, ప్రసన్న



ఫిల్మ్ యాక్టర్ జెమిని సురేష్ శ్రీకృష్ణ నగర్ వస్తావు సంఘం మట్టి గణపతిని ఆదివారం దర్శించుకున్నారు. గణపతి దర్శనం చాలా అందంగా వుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, బుజ్జి, శివంగి, మణికంఠ, సురేష్, రాకేష్, చిన్ని, కృష్ణ, చంటి తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**



మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లోని గణేష్ మండపంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆదివా రం గణనాధుడిని నాయకులు రాజు, వెంకటే ష్, ఖదీర్, భవానీ, భాగ్యారాణి, జాన్ బీ, షాజాన్ హజరై స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.
**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్:**




డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ శ్రీ శివ సూర్య రామాలయ ప్రాంగణములో నెలకొల్పిన గణేష్ మండపంలో అష్ట లక్ష్మి గణపతి హెూమము ఉదయం బ్రాహ్మి ముహూర్త సమయములో వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు వన్నాడీ సునీతా శ్రీనివాస్, విగ్రహాదాతలు సమీల రమేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జిగిని రామమూర్తి, ఉపాధ్యక్షుడు జనార్దనరెడ్డి, దయాకర్,నగేష్, మహిళా మండలి కోశాధికారి నిత్య, కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్య లు గణపతి హెూమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తధనంతరం మధ్యాన్నం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ లో భక్తులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....
**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్......**